RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 217 మంగళవారం, ఆగస్టు 18, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**


తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## పేదల ఆరోగ్యం.. మా బాధ్యత

### 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం

**హైదరాబాద్ :** కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్ వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్?నగర్?లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 2027 డిసెంబర్?లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం : ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్? కింద రూ. 2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ. 21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని, పదేళ్ల అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు. బీఆర్ఎస్





ప్రభుత్వం టిమ్స్? ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్? ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్? ఆస్పత్రులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్?కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

## పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం



**న్యూ ఢిల్లీ :** ఉగ్రవాదంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. టెర్రరిజం పట్ల భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్లలో దేశ భద్రతా సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే ఐఎస్ఐ మద్దతు గల, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు వెల్లడించారు. షహజాద్ భట్టి నెట్‌వర్క్‌కు చెందిన 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేశామని పేర్కొన్నారు. తద్వారా విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో అమిత్ షా పోస్ట్ పెట్టారు."దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు మోదీ సర్కార్ 200 మందికి పైగా షహజాద్ భట్టి నెట్‌వర్క్ ఆపరేటివ్‌లను అరెస్టు చేసింది. ఈ క్రమంలో ఐఎస్ఐ మద్దతుగల ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసింది. విధ్వంసక దాడులకు షహజాద్ భట్టి నెట్‌వర్క్ వేసిన ప్రణాళికలను భగ్నం చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్‌కు ఉన్న జీరో టాలరెన్స్‌కు ఇదొక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది. భారత భద్రతా దళాలు 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో కూడిన ఆపరేషన్లను ప్రారంభించి షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను చిన్నాభిన్నం చేశాయి. ఈ సంస్థ నుంచి ఐఈడీలు, పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, గూఢచర్యానికి ఉపయోగించే సీసీటీవీ కెమెరాలతో సహా భారీ మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. షహజాద్ భట్టి నెట్‌వర్క్ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాలుపంచుకుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం




**అమరావతి, ఆగస్టు 17:** మెగా డీఎస్సీ నియామకాల అంశంపై ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని విశ్వసించామన్నా రు. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవవనరుల్ని తయారుచేశామని అన్నారు. విద్యారంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించిందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీనీ ఏర్పాటు చేసింది ఎన్టీఆరే అని అన్నారు. తాను సీఎం అయిన తొలినాళ్లలోనూ పాఠశాలలు లేకపో వటంపై తక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఇవ్వకుండా 2019-24 మధ్య సంస్కరణలు తెచ్చినట్లు గత పాలకులు డబ్బాలు కొట్టుకున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు పెడితే, టీడీపీ హయాంలోనే 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామన్నారు. ఇంత వరకూ అవినీతి జరి గిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు.

## కల్యాణ లక్ష్మి విషయంలో చర్యలు తీసుకుంటామన్న పొన్నం




**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు అండగా నిలిచేందుకు ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని.. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు, కుట్రల ను అడ్డుకునేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కార్ దిగొచ్చింది. కల్యాణలక్ష్మి అంశంలో తప్పు అధికారులదా లేక న్యాయ విభాగానిదా అనే అంశంపై విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్యాణ లక్ష్మి విషయంలో నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ ఫైల్ చేయకపోవడానికి గల కారణం న్యాయవాదుల తప్పా, అధికారుల తప్పా తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించకుండా ఈ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా ఎత్తివేస్తున్నదని బీఆర్ ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందని తెలిసిందే.

## తెలంగాణ 'సర్' ముసాయిదా జాబితా విడుదల




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సవరణ ము సాయిదా ఓటరు జాబితా విడుదలైంది. ఎన్యు మరేషన్ తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్లు ఉన్నారని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలి పారు. ఎవరి ఓట్లయినా లేకపోయినట్లయితే ఫామ్ 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని చెప్పారు. 92 లక్షల మందికి నోటీసులు ఇస్తా మని సీఈవో సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆన్‌మ్యా ప్డ్ జాబితాలో ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తామని వివరించారు. నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16వ తేదీ తుదిగడువుగా పేర్కొన్నా రు. 73 లక్షల మంది ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) లిస్ట్‌లో ఉన్నారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. అంతకు ముందు.. ఓటరు ముసాయిదా జాబితా విడుదల నేపథ్యంలో పలు రాజకీయపార్టీల ప్రతినిధుల తో తెలంగాణ ఎన్నికల ప్రధానా ధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్ ప్రక్రియలో తదుపరి కార్యచరణపై సీఈవో సుదర్శన్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఎంఐ ఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు సంబం ధించిన నాయకులు హాజరయ్యారు. చేపట్టాల్సిన తదుపరి కార్య చరణపై సుదర్శన్ రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు.

## 22ఏ భూముల అప్‌డేట్‌లో పొరపాటు జరిగింది సారీ చెప్పిన పొంగులేటి

(**హైదరాబాద్ :** అర్బన్ ల్యాండ్ సీలింగ్) లోని భూములను నిషేధిత జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వం విక్రయించిన కొన్ని ఆస్తులు కూడా ప్రస్తుతం 22(ఖ) జాబితాలోనే చేరాయని తెలిపారు. న్యాయబద్ధంగా ఉన్న భూములకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉంటే ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో అధికారులు పొరపాటు చేశారన్న మంత్రి అధికారుల తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల కమిటీ పరిశీలన తర్వాత 22ఏ నుంచి భూములను తొలగిస్తామన్న పొంగులేటి సీఎస్ 7, 14 భూములను రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. 22ఏ భూములపై మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి ఈ నాలుగు జిల్లాల నుంచి అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారని 750 మంది అప్లికేషన్ పెట్టారన్న ఆయన 22ఏ భూములపై ఈ నాలుగు జిల్లాల అధికారులతో కలిసి చర్చించామన్నారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. 22ఏలో పెట్టిన భూములు గతంలో యూఎల్సీ జాబితాలో ఉన్నాయని చెప్పారు. నిషేధిత




జాబితా భూములకు సంబంధించి హైకోర్టులో 6 వేలకుపైగా కేసులు ఉన్నాయన్న ఆయన హైకోర్టుకు పాత కాపీని ఇచ్చారన్నారు. తాజా జాబితా ఇస్తే కేసులు కొట్టేస్తామని హైకోర్టు తెలిపిందని, యూఎల్సీ, జీవోల ద్వారా ఇచ్చిన భూములను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయ లేదన్నారు. ప్రైవేటు ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొ లగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ ఆస్తు లకు నష్టం వాటిల్లకుండా ప్రైవేటు భూములు క్లియర్ చేస్తామన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు.

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది



**హైదరాబాద్ :** జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణనిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్‌సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి



**మెదక్, ఆగస్టు 17:** దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మనోహరా బాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామి క ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమా నులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమ స్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశా ల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తు న్నామన్నారు. స్థానిక పరిశ్రమల కు కూడా ఉద్యో గులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ. 25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరి స్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..
- అవగాహన కార్యక్రమంలో షీ టీం

ఇన్చార్జ్ నర్సింలు






**పరిగి, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ):** సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు,పరిగి పట్టణంలోని పల్లవి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్ ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది.

జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గం జాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీ సులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాంకేతిక కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

- పాలనాధికారికి ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్



**షాద్ నగర్, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ):** ప్రభుత్వ సాంకేతిక కళాశాలలను, పారిశ్రామిక శిక్షణ సంస్థలను 'ది యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం'తో అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు సంఖ్య 97ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రతినిధి ఆకాష్ నాయక్ తీవ్రస్థాయిలో డిమాండ్ చేశారు. సాంకేతిక విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందంటూ, విద్యార్థుల భవిష్యత్తు ను అంధకారంలోకి నెట్టే నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలో ఆకాష్ నాయక్ నాయకత్వంలో అనేక మంది సాంకేతిక విద్యా సంస్థల విద్యార్థులు ఏకమై భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక రెవెన్యూ దిగువ పాలనాధికారికి, మండల రెవెన్యూ అధికారికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. విద్యార్థుల నిరసన గళాన్ని ప్రభుత్వానికి చేరవేసి, జారీ చేసిన ఉత్తర్వులను పునఃసమీక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ.., దశాబ్ద కాలంగా పేద, ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నామమాత్రపు రుసుములతోనే నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజల భాగస్వామ్య విధానాల పేరుతో ప్రైవేటు రంగానికి బాటలు వేయడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమై, కేవలం పరిశ్రమల అవసరాలకు పనిచేసే కార్మికులుగా మాత్రమే మిగిలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యాపార ధోరణులను ప్రభుత్వ విద్యపై రుద్దడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు.ప్రభుత్వం కొత్త విశ్వవిద్యాలయాల పేరుతో ప్రయోగాలు చేయడం మాని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ కళాశాలల బలోపేతంపై దృష్టి సారించాలని సూచించారు. కళాశాలల్లో విద్యుత్, తాగు నీరు, తరగతి గదుల వంటి మౌలిక వసతులు పెంచాలని, సాంకేతిక ప్రయోగశాలలను ఆధునీకరించాలని స్పష్టం చేశారు. చాలా కాలంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి బోధనా ప్రమాణాలను పెంచాలని కోరారు. ?ప్రభుత్వం జారీ చేసిన జీవోలోని పూర్తి వివరాలను, నిబంధనలను సమాజానికి, విద్యార్థి లోకానికి బహిర్గతం చేసి, విద్యార్థులలో నెలకొన్న అనుమానాలను, అభద్రతాభావాన్ని తక్షణమే నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.

డిమాండ్లు నెరవేరని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమాయత్తం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, స్థానిక సాంకేతిక కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# మా భూములు వదిలేయండి సార్

## అధికారుల కాళ్లపై పడి ఏడ్చినా రైతులు

- చస్తే బొంద పెట్టడానికైనా జాగ ఇవ్వండి
- లంచం అడిగారని ఏసీబీకి పట్టించినందుకేనా మాకు ఈ గతి



**కుల్కచర్ల, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ):** మా తాతలు, తండ్రుల కాలం నుండి ఈ భూములను నమ్ముకునే బతుకుతున్నాం. పంటలు పండించుకునే భూములను లాక్కుంటే మేము ఎలా బతకాలి కనీసం చస్తే బొంద పెట్టడానికైనా కాస్తంత జాగ వదిలేయండి" అంటూ రైతులు ఫారెస్ట్ అధికారుల కాళ్లపై పడి బోరున విలపిస్తున్న దృశ్యాలు ప్రతీ ఒక్కరినీ కలచి వేస్తున్నాయి. దాదాపు మూడు తరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూములను ఉన్నపళంగా లాక్కోవడమేంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన సంబంధించిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామంలో అటవీ శాఖ అధికారుల వైఖరి తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది. గడచిన రెండు నెలలుగా పేద రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో అధికారులు బలవంతంగా ప్లాంటేషన్ (మొక్కలు నాటే) కార్యక్రమం చేపడుతున్నారు. తరతరాలుగా జీవనాధారమైన భూములను లాక్కుంటుండటంతో గిరిజనులు, అటవీ నివాసిత రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**పగబట్టి వేధిస్తున్నారా**

గతంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సీతాఫలం టెండర్ విషయంలో లంచం డిమాండ్ చేసిన ఫారెస్ట్ అధికారులను ఏసీబీకి పట్టించారని, ఆ కక్ష మనసులో పెట్టుకునే అధికారులు ఇప్పుడు తమ భూములను గుంజుకుంటూ పగ తీర్చుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ కొత్త డీఎఫ్ఓ బత్తుల విశాల్, స్థానిక అటవీ సిబ్బంది నిర్దాక్ష్యంగా ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నాయకులు మౌనం అధికారుల నిర్లక్ష్యం**

సమస్య తీవ్రంగా ఉన్నా పరిష్కరించాల్సిన స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు నోరు మెదపకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్, ఎమ్మార్వో, డీఎఫ్ఓ ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఏ ఒక్క అధికారీ పట్టించుకోకపోవడం ప్రభుత్వ ఉదాసీనతకు అద్దం పడుతోంది.గతంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వారి తండ్రి గారు ఏళ్ల తరబడి మా పోడు భూములకు రక్షణ కల్పించి విడిపించారు. కానీ నేడున్న ప్రజాప్రతినిధులు కనీసం పలకరించడానికి కూడా ముందుకు రావడం లేదు" అని గ్రామస్తులు వాపోతున్నారు.

**గుండె పగిలి రైతు మృతి ఆపై 'వాచర్' లాలూచీ**

తమ కళ్లముందే భూములు పోతున్నాయన్న తీవ్ర మనస్తాపంతో జక్లపల్లి కనకయ్య అనే పోడు రైతు గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. రైతు ప్రాణం పోయినా అటవీ అధికారుల తీరు మారలేదు. భూములు కోల్పోయిన రైతులకు 'వాచర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తాం' అంటూ ఫారెస్ట్ రేంజర్ మాట్లాడటం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూములను లాక్కుని కూలీలుగా మారుస్తారా అని మండిపడుతున్నారు.

**మేము ఈ రాష్ట్రంలో లేమా బాధితుల నిలదీత**

"తినడానికి పండించే వర్షాధార పంటలే మాకు దిక్కు.

భూములు పోతే మా ఊరు వల్ల కాదే అవుతుంది. మేము ఈ ప్రభుత్వంలో లేదా మా ఊరు ఈ రాజ్యంలో లేదా అని గిరి జనులు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరు చుకు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి అటవీ అధికారుల దౌర్జన్యాన్ని అరికట్టి, తమ భూములను తమకు దక్కేలా చూడాలని కోరుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి



- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ):** ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజా వాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 113 దరఖాస్తులను స్వీకరించారు. పెన్షన్,భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, సంబంధిత శాఖలకు సంబంధించి దరకాస్తు లను స్వీకరించారు. ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూనిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని ,ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని, శాఖల వారిగా పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈరోజు నుండి ప్రతి మండలం లో ఏం పి డి ఓ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, మండలాల లో ఉండే ప్రజలు ప్రతి సోమవారం మండలాల్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని' మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం లో బాగంగా జిల్లాకు ఉన్న లక్ష్యం మేరకు సంబంధిత అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ స్వర్ణ లత, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ౯౨ లక్షల మందికి 'సర్' నోటీసులు ముసాయిదా ఓటరు జాబితా విడుదల



**హైదరాబాద్ :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక స మగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో కీలకమైన ఎన్యుమరేషన్ దశ పూర్తయింది. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించిన ఎన్యుమరేషన్ ప్రక్రియలో రాష్ట్రంలోని మొత్తం 3,38,26,4 48 మంది ఓటర్లలో 2,64,87,213 మంది (78.30%) ఫామ్‌లను సమర్పించినట్టు తేలింది. ఈ వివరాలతో ముసాయిదా ఓటరు జాబితాను సోమవారం రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్వోలు) ప్రచురించారు. బీఆర్కే భవన్‌లోని తన కార్యాలయంలో సోమవారం మీడియాకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. అనామలిస్ జాబితాలో ఉన్న 60.50 లక్షల మంది, అన్‌మ్యాప్‌డ్‌గా గు ర్తించిన 32 లక్షల మంది.. మొత్తం 92 లక్షల మందికి నోటీసులు జారీచేయనున్నట్టు చెప్పా రు. అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) జాబితాలో 73 లక్షల మంది ఉన్నారని తెలిపారు. 9,22,229 మంది (2.73%) మృతి చెందినవారిగా, 57,46, 803 మంది (16.99%) శాశ్వతంగా తరలివెళ్లిన/అందుబాటులో లేని ఇతర క్యాటగిరీలుగా, 6,70,203 మంది (1.98%) ఒకటి కంటే ఎకువ ప్రాం తాల్లో ఓటర్ల జాబితాలో నమోదైనవారిగా గు ర్తించినట్టు పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ ఫామ్ లు సమర్పించిన 2.64 లక్షల మందిలో 1.72 లక్షల మంది మాత్రమే ఫామ్‌లను సక్రమంగా నింపారని వెల్లడించారు. బీఎల్‌వోలు గుర్తించలేకపోయిన లేదా ఎన్యుమరేషన్ ఫామ్‌లు తిరిగి ఇవ్వనివారిలో ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్లుగా మారినవారు, ఉనికిలో లేని వ్యక్తులు, వి విధ కారణాలతో ఓటరుగా నమోదు కావడాని కి ఆసక్తి చూపనివారు ఉన్నట్టు తెలిపారు. వీరిలో అర్హులైన ఓటర్లకు మళ్లీ జాబితాలో చేరే అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. చేర్చుకోవచ్చని సూ చించారు. ఒకేచోట కొనసాగించనున్నట్టు స్పష్టంచేశారు.

# నేడు నిషేధిత జాబితాపై బీఆర్ఎస్ పోరుబాట



**మేడ్చల్:** ప్రైవేట్ ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధిత జాబితా లో చేర్చిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచి పోరుబాట పట్టనున్నది. మంగళవారం మల్కాజిగిరి నియోజకవర్గంలో జరిగే పోరుబాటలో హరీశ్‌రావు పాల్గొననున్నారు.

# ప్రచార ఆర్భాటాలు చాలు

# పట్టణ సమస్యలు పరిష్కరించండి

- ప్రమాదకర ఇనుప స్తంభాలు వెంటనే తొలగించాలి..
- పగటిపూట వెలుగుతున్న లైట్లు పెరుగుతున్న బిల్లులు
- 2 లక్షల కరెంటు బిల్లు రూ. 5 లక్షలకు ఎలా పెరిగింది.

ప్రజాధనం వృథా చేస్తే.. సహించేది లేదు..

- పరిగి మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ నరేష్



**పరిగి, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పట్టణంలో లో - వోల్టేజ్ సమస్యతో పాటు విద్యుత్ వృథా, ప్రమాదకర ఇనుప స్తంభాలు, కొత్త లైట్ల ఏర్పాటుపై విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రజలకు స్పష్టమైన ఫలితాలు చూపించాలి.. ప్రజాధనం వృథా కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి ప్రజాధనం వృథా కాకూడదు, ప్రజల భద్రతలో రాజీ పడేది లేదని పరిగి మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ కే నరేష్, తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిగి పురపాలక సంఘంలో జరుగుతున్న విద్యుత్ వృథా, అడ్డగోలుగా పెరిగిన బిల్లులు, అధికారుల తీవ్ర నిర్లక్ష్యంపై 18వ వార్డు కౌన్సిలర్ నరేష్ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం ప్రచారం కోసమే పనులు చేయడం మాని, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అంశాలపై దృష్టి పెట్టాలని ఘాటుగా నిలదీశారు. పరిగి ప్రజల తరఫున ఆయన పలు అంశాలను ప్రస్తావిస్తూ, మున్సిపల్ పాలకవర్గ వైఫల్యాలను ఎండగట్టారు.

**రూ. 2 లక్షల బిల్లు రూ. 5 లక్షలకు ఎలా పెరిగింది.**

పురపాలక సంఘానికి గతంలో దాదాపు రూ. 2 లక్షల వరకు మాత్రమే వస్తున్న విద్యుత్ బిల్లు, ప్రస్తుతం ఏకంగా రూ. 5 లక్షలకు చేరం వెనుక భారీ స్థాయిలో నిధుల దుర్వి నియోగం లేదా పర్యవేక్షణ లోపం ఉందనే అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. ప్రజ లు కష్టపడి చెల్లించే పన్నుల డబ్బుతో పుర పాలక విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నప్పుడు, ఇం త భారీగా వ్యయం పెరగడానికి గల కారణాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు.

**పగటిపూట వెలుగుతున్న లైట్లు..**

పట్టణంలోని అనేక ప్రాంతాల్లో పగటిపూట కూడా వీధి దీపాలు ఆపకుండా వెలుగుతూనే ఉండటం అధికారుల అలసత్వానికి నిదర్శనమని మండిప డ్డారు. విద్యుత్ భారీగా వృథా అవుతున్నా అరికట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ వృథాను అరికట్టేందుకు టైమర్లు, ఆటోమేటిక్ స్విచింగ్ సిస్టమ్స్ లేదా సరైన కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ల స్థాయిలో ఎన్నిసార్లు ప్రతిపాదించినా, పాలకవర్గం ఏమాత్రం పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇనుప స్తంభాలతో ప్రాణాలకు ముప్పు..**

పట్టణంలో ప్రమాదకరంగా మారిన ఇనుప స్తంభాలను తొలగించకపోవడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. అలాగే అనేక వీధుల్లో ఇప్పటికీ చీకటి అలుముకుని ఉన్నా కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేయడంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పట్టణంలో నెలకొన్న లో-వోల్టేజ్ సమస్యతో పాటు, ప్రమాదకర ఇనుప స్తంభాల తొలగింపు, కొత్త లైట్ల ఏర్పాటుపై విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

**మాటలు వద్దు చేతలే ముఖ్యం...**

ప్రజాధనం వృథా కాకుండా చూడటంతో పాటు, ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్ర స్థాయిలో మార్పు వచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ చైర్ పర్సన్ మరియు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని సంవత్సరాలు నరేష్ హెచ్చరించారు.

**22ఏ భూముల విషయంలో మంత్రి పొంగులేటి క్షమాపణలు**

## అధికారుల తప్పిదం వల్లే అంటూ వ్యాఖ్య




సెక్షన్ 22ఏ భూముల విషయంలో చెలరేగిన వివాదంపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పందించారు. ప్రజలకు క్షమాపణలు చెప్పారు. సోమవారం సాయంత్రం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఈ అంశంపై వివరణ ఇచ్చారు. అధికారుల వల్లే తప్పు జరిగిందని, వారి తరఫున తాను క్షమాపణలు చెబుతున్నానన్నారు. ఈ వివాదానికి అధికారులే కారణమంటూ తప్పిదాన్ని వారిపై తోసే ప్రయత్నం చేశారు.ప్రైవేటు భూముల్ని నిషేధిత సెక్షన్ 22ఏ కింద చేర్చారంటూ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచి దీనిపై 750 దరఖాస్తులు వచ్చాయన్నారు. తమ భూముల్ని అక్రమంగా నిషేధిత జాబితాలో చేర్చారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయని చెప్పారు. దీంతో ఈ అంశంపై నాలుగు జిల్లాల అధికారులతో చర్చించినట్లు తెలిపారు. "సెక్షన్ 22ఏ భూములపై మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల అధికారులతో చర్చలు జరిపాం. ప్రస్తుతం ఈ జాబితాలో చేర్చిన భూములు గతంలో యూఎల్‌సీ జాబితాలో ఉండేవి. అయితే, నిషేధిత భూముల జాబితాను అప్‌డేట్ చేసే క్రమంలో పొరపాటు జరిగింది. ఇది అధికారుల నుంచి జరిగిన పొరపాటు. వారి తరఫున మేం క్షమాపణలు కోరుతున్నాం.ప్రైవేటు ఆస్తుల్ని వెంటనే 22ఏ జాబితా నుంచి తొలగిస్తాం. దీనికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేసేందుకు 1800 5994788 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చు. ఫిర్యాదు అందిన మూడు రోజుల్లోగా స్పందిస్తాం. ఒకవేళ ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ కాకపోతే దానికి సంబంధించిన పూర్తి వివరాల్ని వారికి అందజేస్తాం. ఒకవేళ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తే.. పొంగులేటి వివరణ ఇచ్చారు.

## గణేష్ ను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు రమేష్ కుమార్



**కుల్కచర్ల, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రజా దర్బార్ రిపోర్టర్ గున్నే గణేష్ అమ్మ, ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకోని సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కేశవులు, కులకచర్ల మండల అధ్యక్షుడు గుండాల వెంకటేష్, కులకచర్ల మండల మాజీ అధ్యక్షుడు గాదే మహిపాల్, బీజేవైఎం వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి




**బొంరేస్ పేట్, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా బొంరేస్ పేట్ మండలం, బోట్లవాణి తండా పంచాయతీ పరిధిలోని పూర్య నాయక్ తండాలో ఉపసర్పంచ్ రవి నాయక్ నూతన గృహప్రవేశ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ పట్నం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రవి నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై స్థానిక సర్పంచ్ బాలు నాయక్‌తో మాజీ ఎమ్మెల్యే చర్చించారు. గ్రామంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావడం లేదని సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన నరేందర్ రెడ్డి, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాభివృద్ధికి నిధులు విడుదలయ్యేలా చూడాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి ఆగితే ఊరుకునేది లేదని, అవసరమైతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోట్ల యాదగిరి, శేరి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట్ల మైపాల్, లగచర్ల సురేష్, రవిగౌడ్, మాసాని వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, పులిసింగ్ నాయక్, విశాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన కార్యదర్శి పై చర్యలేవి

- మండల అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం..
- ఇంటి అనుమతుల పేరుతో రూ. 10 వేల దోపిడీ..
- లంచగొండి అధికారులపై చర్యల కోసం గ్రామస్తుల డిమాండ్




**పరిగి, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అనుమతుల పేరుతో వసూళ్లకు పాల్పడిన కార్యదర్శి పై చర్యలేవి పై అధికారులకు ఫిర్యాదు చేసి వారం రోజులు గడిచిన పట్టించుకోరా అంటూ మండల అధికారుల నిర్లక్ష్యపు తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు, వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూప్ ఖాన్ పేట్ పంచాయతీ కార్యదర్శి అక్రమాలు, లంచగొండితనం గ్రామంలో కలకలం రేపుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో ఏ చిన్న పని కావాలన్నా, చివరకు ఇంటి నిర్మాణ అనుమతుల వరకు ప్రతి దానికి ఒక రేటు ఫిక్స్ చేసి గ్రామస్తుల నుంచి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాసేవ చేయాల్సిన స్థానంలో ఉండి, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కార్యదర్శి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఓ ఘటన పంచాయతీ కార్యదర్శి అవినీతికి నిదర్శనంగా నిలిచింది. ఒక బాధిత యువకుడు తన ఇంటి నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం నిర్ణయించిన అధికారిక రుసుము రూ. 35,000 మాత్రమే. కానీ, పంచాయతీ కార్యదర్శి అదనంగా రూ. 10,000 లంచం డిమాండ్ చేశారు. "మొత్తం రూ. 45,000 ఇస్తేనే అనుమతి పత్రాలు ఇస్తాను, లేకపోతే నీ పని కాదు" అని తేల్చి చెప్పారు. అంతటితో ఆగకుండా, ఆ లంచం డబ్బులను నేరుగా తన చేతికి కాకుండా తన బంధువుల ఫోన్ పే నెంబర్‌కు పంపాలని ఆదేశించారు. బాధితుడు వేరే దారి లేక రూ. 45,000 ఆన్ లైన్ ద్వారా పంపించినప్పటికీ, కార్యదర్శి అతనికి ఒక నకిలీ (డూప్లికేట్) ప్రొసీడింగ్ పత్రాన్ని కట్టబెట్టారు. ఆ తర్వాత సదరు యువకుడు ఆ పత్రాన్ని ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళ్లగా, అది డూప్లికేట్ అని తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు తిరిగి వచ్చి కార్యదర్శిని నిలదీయడంతో ఆమె బాగోతం బట్టబయలైంది. బాధితుడు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, తప్పించుకునే మార్గం లేక చివరికి ఒరిజినల్ ప్రొసీడింగ్ పత్రాన్ని ఇచ్చినట్లు బాధితుడు మీడియా ముందుకు వచ్చి వాపోయాడు. ఈ దారుణ ఘటనపై గ్రామస్తులందరూ ఏకమై మండల స్థాయి అధికారులకు పంచాయతీ కార్యదర్శిపై ఆధారాలతో సహా రాతపూర్వక ఫిర్యాదు చేశారు. అయితే, ఫిర్యాదు చేసి ఇన్ని రోజులవుతున్నా సదరు కార్యదర్శిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు కూడా ఈ అవినీతికి సహకరిస్తున్నారా లేక కార్యదర్శిని కాపాడుతున్నారా అని రూప్ ఖాన్ పేట్ ప్రజలు తీవ్ర స్థాయిలో మండిప డుతున్నారు.

**అధికారుల మౌనం వెనుక మతలబేంటి**

ఫిర్యాదు వచ్చి రోజులు గడుస్తున్నా విచారణ చేపట్టకపోవడం లేదా చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, మండలాధికారులు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమాలు ప్రత్యక్షంగా బయటపడినప్పటికీ మండల స్థాయి అధికారులు సైలెంట్‌గా ఉండటంపై ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల ఈ ఉదాసీనత కార్యదర్శిని కాపాడే ప్రయత్నంలో భాగమేనా అని రూప్ ఖాన్ పేట్ గ్రామస్తులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. మండల అధికారుల ఈ నిర్లక్ష్యపు ధోరణి బాధ్యతారాహిత్య వ్యవహారంపై గ్రామస్తుల్లో తీవ్ర అనుమానాలు, అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి.

**ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి..**

ప్రజాధనాన్ని సుష్టుగా తింటూ, నిబంధనలకు నీళ్లొదులుతూ లంచాల వేటలో మునిగిపోయిన రూప్ ఖాన్ పేట్ పంచాయతీ కార్యదర్శితో పాటు, ఎంపీడీఓ ఆఫీస్‌లో అక్రమాలకు పాల్పడుతున్న ఎంపీఓపై తక్షణమే ఉన్నతాధికారులు.

శాఖాపరమైన చర్యలు తీసుకో వాలని, లేనిపక్షంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామ స్తులు, బాధితులు హెచ్చరిస్తున్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్

- సాంకేతిక కోర్సులను ఇతర శిక్షణలతో కలిపే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఉత్తర్వు సంఖ్య 97ను వెంటనే రద్దు చేయాలి:
- భారత విద్యార్థి సమాఖ్య వికారాబాద్ జిల్లా కమిటీ..




**వికారాబాద్, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** భారత విద్యార్థి సమాఖ్య వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై కొంపల్లి ప్రభుత్వ సాంకేతిక కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నవ భారత నైపుణ్య విశ్వవిద్యాలయం పేరుతో తీసుకువస్తున్న విధానాల ద్వారా సాంకేతిక కోర్సులను ఇతర నైపుణ్య శిక్షణలతో కలపడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక విద్య అనేది ప్రత్యేకమైన విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను పెంచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ఇతర శిక్షణా కోర్సులతో కలపడం సరికాదని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి, శిక్షణ పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి సాంకేతిక విద్యా మండలి వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం నిలిపివేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యను కేవలం నైపుణ్య శిక్షణకే పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజనీరింగ్ విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తర్వు సంఖ్య 97ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, సాంకేతిక కోర్సులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారుసాంకేతిక కోర్సులను ఉన్నత ఇంజనీరింగ్ విద్యకు అనుసంధానిస్తూ పైస్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, నైపుణ్య విశ్వవిద్యాలయం పేరుతో ఈ విద్య స్థాయిని తగ్గించే విధానాలను తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోకుండా, విద్యార్థులు, విద్యా నిపుణులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, సాంకేతిక విద్యార్థులను సమీకరించి భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి సమాఖ్య వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యులు అనిల్, పాండు, సాత్విక్, సాయి, పునీత్ గౌడ్, వర్ష, భవన్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే మాటల ప్రభుత్వం కోతల పాలన

- ఆరు గ్యారంటీలు.. ఆరని ఆవేదనలు..
- ప్రచారంలో ఫస్ట్.. ప్రజా సంక్షేమంలో లాస్ట్
- పేరుకే ప్రజాపాలన.. నడిచేది ప్రచార పాలన
- మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడప దాటట్లేదు..
- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకలు తక్షణమే పునరుద్ధరించాలి..
- నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి..







**పరిగి, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, సంక్షేమ పథకాల పట్ల చూపిస్తున్న తీవ్ర అలసత్వానికి నిరసనగా పరిగి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి పట్టణ బస్టాండ్ ఆవరణలో మాజీ శాసనసభ్యులు బొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలన తీరుపై, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై మరియు పరిగి స్థానిక ఎమ్మెల్యే వ్యవహార శైలిపై మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిధులు, నీళ్లు, నియామకాల సాధనతో పాటు సకల జనుల సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన గుర్తుచేశారు. ఒకప్పుడు కేవలం రెండు రూపాయల కిలో బియ్యం, రూ. 200 పింఛను మాత్రమే పరిమితమైన పరిస్థితి నుంచి, కేసీఆర్ అధికారంలోకి రాగానే పింఛన్లను రూ. 2,016కి పెంచి, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి విప్లవాత్మక పథకాలతో తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపారని కొనియాడారు. ముఖ్యంగా పేద ఇంటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆసరాగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ. 1,00,116 అందిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రవర్ణాలలోని పేదలందరికీ అండగా నిలిచారని తెలిపారు.

**సాధ్యంకాని హామీలు పథకాలకు కొర్రిలు..**

2023 ఎన్నికల్లో అధికారం చేపట్టడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సాధ్యంకాని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో చేస్తామన్న రుణమాఫీ, 24 గంటల విద్యుత్, సంక్షేమ పథకాలన్నింటినీ నీరుగార్చారని ఆరోపించారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకమనే ఏకైక నెపంతో ప్రజలకు ఎంతో మేలు చేసే స్కీములను నిలిపివేయడానికి కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గడిచిన కాలంలో ప్రజాపాలన పేరుతో ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని స్పష్టం చేశారు. ?హైకోర్టులో నడుస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన అంశం పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బలమైన కౌంటర్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం లీగల్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తూ ఈ పథకాన్ని ఆపేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**మాటలు కోటలు దాటుతున్నాయి... చేతలు గడప దాటట్లేదు..**

మరోవైపు పరిగి స్థానిక ఎమ్మెల్యే తీరుపై మహేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని, సాధారణ ప్రజల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. నియోజకవర్గానికి రావాల్సిన సంక్షేమ ఫలాలు, పేదలకు అందాల్సిన ఇళ్లు ఇతర లబ్ధిని కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, వారి అనుచరులకు మాత్రమే కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా రాజకీయాలు చేస్తూ సాధారణ ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడాలి**

ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకలు తక్షణమే పునరుద్ధరించి, పేదలకు విడుదల చేయకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, అవసరమైతే నాటి తెలంగాణ ఉద్యమం తరహాలోనే ప్రతి గ్రామంలోనూ ఎక్కడికక్కడ కొట్లాడి ఈ స్కీములను సాధించుకుంటామని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ నిర్లక్ష్య వైఖరిని వీడి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పరిగి, దోమ, పూడూర్, కుల్కచర్ల, చౌడ పూర్, గండిడ్, మహ్మదాబాద్, మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

### -ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



**ఏలూరు, ఆగష్టు, 16 :** సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్లో ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర సంగ్రామ సమయంలో తెల్లదొరలను దేశం నుండి తరిమివేయడంలో ఆయన చూపిన పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న ఒక సంఘ సంస్కర్త. అంటరానితనానికి వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారని, అట్టడుగు వర్గాలు, గ్రామీణ సమాజాల అభ్యున్నతికి, వారి హక్కుల కోసం కృషి చేశారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న రైతు--కార్మిక పక్షపాతి అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## గోడకూలి విద్యార్థి అరుణ్ తేజ మృతి చెందటంపై మంత్రి కొండపల్లి దిగ్భ్రాంతి




**విజయనగరం, ఆగస్టు 17 :** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహారీ కూలీ పదో తరగతి విద్యార్థి మృతిచెందడం చాలా బాధాకరమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. అరుణ్‌తేజ అనే పదో తరగతి విద్యార్థి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ఈ విషయంపై విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ గారు వెంటనే స్పందించి మృతి చెందిన విద్యార్థికి ప్రభుత్వం తరపున రు. 5 లక్షల పరిహారం అందజేయడంతో పాటు గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే స్థానిక మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి గారు ప్రమాదంపై దర్యాప్తుకు ఆదేశించినట్టు మంత్రి కొండపల్లి తెలిపారు. విద్యార్థుల విషయంలో విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

# బీసీలకు చేస్తున్న మోసానికి త్వరలో కాంగ్రెస్ కు బుద్ధి చెప్తాం

- 32 నెలల కాంగ్రెస్ పాలనలో బీసీలకు దక్కింది శూన్యమే..
- మాటలకే పరిమితమైన కామారెడ్డి బీసీ డిక్లరేషన్..
- సామాజిక న్యాయంపై రేవంత్ రెడ్డి మాటలు హాస్యాస్పదం
- త్వరలోనే దగాకోరు పాలనకు స్వస్తి పలుకుతాం
- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్



**పరిగి, ఆగస్టు 18 ( తెలంగాణ డైలి న్యూస్ ):** పాలన మర్చిపోయి సామాజిక న్యాయం సాధించేశామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్న ప్రగల్భాలు, చెప్తున్న మాటలు అత్యంత హాస్యాస్పదంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ముకుంద నాగేశ్వర మాట్లాడుతూ.. అధికారం చేపట్టి 32 నెలలు కావస్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సమాజానికి చేసిన ఏకైక మేలు 'నమ్మకద్రోహం' మాత్రమేనని, ఓట్లేయించుకుని గద్దెనెక్కిన తర్వాత బీసీలను పూర్తిగా విస్మరించి పగటి వేషగాళ్లలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల స్టంట్‌లో భాగంగా కామారెడ్డిలో పవిత్రంగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించింది. బీసీలకు ఇచ్చిన ఒక్క ప్రధాన హామీని కూడా నెరవేర్చకుండా సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి ఎక్కడిదని ప్రశ్నించారు.

**కొడంగల్ ముదిరాజులకు వెన్నుపోటు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో 30 శాతానికి పైగా జనాభా ఉండి, ఆయనను గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన ముదిరాజ్ సామాజిక వర్గానికి తీవ్ర వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజులను బీసీ–డీ గ్రూపు నుండి బీసీ–ఏ గ్రూపునకు మారుస్తూ జీవో నెం. 15 అమలు చేస్తామన్న కామారెడ్డి డిక్లరే షన్ ఎన్నికల హామీని అటకెక్కించి ముది రాజులను దగా చేశారని మండిపడ్డారు.

**నామినేటెడ్ పదవుల్లో గుత్తాధిపత్యం -- బీసీలకు శూన్యం**

రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు ప్రాతిపదికన నామినేటెడ్ పదవులలో న్యాయమైన వాటా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. స్వయంగా సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అహంకార ఆధిపత్య రాజకీయాలను ఎండగట్టారు. వికారాబాద్ (ఎస్సీ రిజర్వుడు) స్థానం మినహాయిస్తే, మిగిలిన పరిగి, కొడంగల్, తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులన్నింటినీ ఒక్క సామాజిక వర్గానికి చెందిన నాయకులే కబ్జా చేశారని నిరసన వ్యక్తపరిచారు. వికారాబాద్ జిల్లాలో ఒక్క ముదిరాజుకు లేదా బీసీ నాయకుడికి జిల్లా, రాష్ట్ర స్థాయి పదవి దక్కకుండా కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.


**స్థానిక సంస్థల్లోనూ ఆధిపత్య దోపిడీ.**

స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ వర్గపోరు, ఆధిపత్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పరిగి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవుల్లో ఒక్క పదవిని కూడా బీసీలకు దక్కకుండా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు తొక్కిపెట్టడం విచారకరమన్నారు. ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్న కోదండరాం రెడ్డికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి, దాన్ని గొప్పగా 'సామాజిక న్యాయం'గా చిత్రీకరించుకుంటున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్నే హేళన చేసేలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తమ వర్గానికి చెందిన నాయకులకు పీఠాలు వేసుకోవడమే సామాజిక న్యాయమా అని నిలదీశారు.

**బీసీల ఓట్లతో ఆటలొద్దు -- భవిష్యత్తులో బుద్ధి చెప్తాం..**

రాష్ట్రంలో బీసీలకు, ముఖ్యంగా అత్యధికంగా ఉన్న ముదిరాజులకు తగిన అవకాశాలు ఇవ్వకుండా కాంగ్రెస్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. గతంలో ముదిరాజులను నిర్లక్ష్యం చేసిన పార్టీలకు బీసీ ప్రజలు ఎలాంటి గతి పట్టించారో చరిత్ర చెప్తోందని, ఇప్పుడు అదే దారిలో పయనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రాబోయే ఎన్నికల్లో ముదిరాజులు, బీసీలు ఏకమై ఘోర పరాభవాన్ని మిగల్చడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వానికి మిగిలి ఉన్న కాలంలోనైనా తక్షణమే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసి, మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ముదిరాజులకు నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐలలో 2026-27/28 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడవ విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం





**విజయవాడ,17.08.2026.** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐలలో 2026–27/28 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడవ విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు విజయవాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ మరియు జిల్లా కన్వీనర్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 4.00 గంటలలోపు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, అదే రోజు సాయంత్రం 5:00 గంటలలోపు సర్టిఫికెట్ల పరిశీలన (వెరిఫికేషన్) చేయించుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 20 వ తేదీన విజయవాడ ప్రభుత్వ ఐటీఐ నందు అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని, అభ్యర్థులు తమ మెరిట్ నంబర్ ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్‌కు నేరుగా హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో ప్రవేశం పొందే ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వర్గాల అభ్యర్థులు రూ. 60/– కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, ప్రైవేట్ ఐటీఐలలో చేరేవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత ఫీజు చెల్లించాలని తెలిపారు. మెరిట్ నంబర్, ఇతర పూర్తి వివరాల కోసం విజయవాడ ప్రభుత్వ ఐటీఐ హెల్ప్ డెస్క్‌ను గానీ, 0866–2475575, 94906 39639, 77804 29468 ఫోన్ నంబర్లలో గానీ సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## పెద్ద కాపర్తిలో ఆలయ పున: నిర్మాణా భూమి పూజ కార్యక్రమం



**చిట్యాల,ఆగస్టు 17**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సుమారు 600 – 700 సంవత్సరాలు గల అత్యంత పురాతనమైన శివాలయం, కాకతీయ రాణి రుద్రమదేవి సేనాధిపతి గోన గన్నారెడ్డి నిర్మించిన ఈ దేవాలయ గర్భాలయంలోని శివలింగం, ప్రాణవట్టం, నంది, వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు పూర్వం ముష్కరుల దండయాత్రలో ధ్వంసం చేయబడ్డాయి. ప్రస్తుతం అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయి. సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచాటనతో ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ , ఏలేశ్వరం అమరేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ (భూమి పూజ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన పున: నిర్మాణ నమూనా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నారాయణ మధుసూదన్ గుప్తా, ఉపాధ్యక్షులు చింతకింది తిరుమలయ్య, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం కార్యదర్శి నీలకంఠం నరేష్ కోశాధికారి నారాయణ రమేష్ గుప్తా, రవీందర్ గుప్తాకమిటీ సభ్యులు ఏర్పుల సత్తయ్య, ఏదుల్ల లక్ష్మమ్మ, గుజ్జర్ యాదగిరి, ఏర్పుల లక్ష్మమ్మ, ఆవుల జానయ్య, బండారి వెంకన్న,నల్లవెల్లి బుచ్చమ్మ, పాల్గొన్నారు.

తెలంగాణ
డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
మంగళవారం,
ఆగస్టు 18, 2026


# రేవంత్ రెడ్డికి సోషల్ జస్టిస్ కు అర్థం తెలుసా

## ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్

ములుగు, పరకాలలో ముఖ్యమంత్రి బూతుల పరంపం కొనసాగించారు రేవంత్ రెడ్డి సైకోలా మారిపోయాడని.. రేవంత్ రెడ్డి అల్లు లా..సజ్జనుడా చెప్పాలని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమాం ేశంలో దాసోజు మాట్లాడుతూ..గాంధీ పెట్టిన పార్టీకి ముఖ్యమంత్రివేనా రేవంత్ రెడ్డి. వీధి రౌడీలా మాట్లాడటం రాజకీయమా. తెలంగాణ గాంధీ కేసీఆర్ తన వెంట్రుక పీకలేడని రేవంత్ రెడ్డి మాట్లాడతాడా. తన నెత్తి మీద తనే చేయి పెట్టుకొని రేవంత్ రెడ్డి మసి అయి పోతాడు. రేవంత్ రెడ్డి భాషే రేవంత్ ను భస్మం చేస్తుంది . రేవంత్ రెడ్డిని తన భాషే భస్మం చేస్తుంది. రేవంత్ రెడ్డి 18 గంటలు పని చేసి రాష్ట్రానికి ఏం చేశావు. 78 సార్లు డిల్లీకి మూటలు మోసావు అని దాసోజు అన్నారు.మోసగాళ్లకు మోసగాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి లాంటి కేటుగాడు మరొకరు లేరని దాసోజు ఫైర్ అయ్యారు. కోర్టుల్లో కేసులు వేయించి కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలను ఆపేశారు. పచ్చగా కళకళలా



డుతున్న తెలంగాణను బొక్కా బోర్లా పడేశారు. చేవెళ్ల, షాబాద్ ప్రాంతాల్లో గద్దల లెక్క వాలి భూములను దోచుకుంటున్నారు. మ్యానిఫెస్టోలో సన్న వడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తామని పెట్టలేదు..అలా పెట్టామని చెబితే అరగుండుతో తిరుగుతానన్నారు.రేవంత్ రెడ్డికి సోషల్ జస్టిస్ కు అర్థం తెలుసా.. రేవంత్ రెడ్డి ది సోషల్ జస్టిస్ కాదు ..అనుముల జస్టిస్ మీనాక్షి నటరాజన్ కు దండం పెట్టి చెబుతున్న రేవంత్ రెడ్డిని నంది గ్రామ్ లో శిక్షణకు పంపించండి. ముఖ్య మంత్రి తన అనుచరుడు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపించాడు. వి హనుమంత రావుకు రాజ్యసభ ఎందుకు ఇవ్వలేదని దాసో జు శ్రవణ్ ప్రశ్నించారు.

**శిఖండిలా పెట్టుకొని డ్రామాలు..**

రేవంత్ రెడ్డి డబ్బు సంచులు దొబ్బి ఎవరెవరి గొంతు కోశాడో నాకు తెలుసు. నా గొంతు కోసి కోదండరాం ను ఎమ్మెల్సీ చేశాడు. రేవంత్ రెడ్డి.

. కోదండ రామ్ ను శిఖండిలా పెట్టు కొని డ్రామాలు ఆడుతున్నాడడని దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి ప్రెసిడెంట్ గా చేశాననటం దౌరరికం.. ఫ్యూడల్ మనస్తత్వం. రేవంత్ రెడ్డి నీ ఆసులపై చర్చకు రావాలి. త్వరలోనే కాం దీశీకుల భూములపై పడతారు. .రేవంత్ రెడ్డి.. ముత్యాల ముగ్గు సినిమాలో రావు గోపా ల్ రావు లాంటోడు. రేవంత్ రెడ్డికి కేసీఆర్ ఎందుకు.. దమ్ముంటే కేటీఆర్ హరీష్ రావును ఎదుర్కో అని సవాలు విసిరారు. అందరి ఇళ్లలో పంచాయతీలు ఉంటాయి. ముఖ్య మంత్రి కుర్చీలో కూర్చొని అందరి ఇళ్లలో తొంగి చూస్తున్నావా తిరుపతి రెడ్డి బిడ్డ పెళ్లికి రేవంత్ రెడ్డి కుటుంబం ఎందుకు వెళ్లలేదు. రాహుల్ మీనాక్షి జోక్యం చేసుకుని రేవంత్ తీరు ను మారిస్తే మంచిది .లేదంటే కాంగ్రెస్ కు సమాధి తప్పదు.

# 22A సెక్షన్ పేరుతో ప్రజల సొమ్ము నిలువు దోపిడి హరీశ్ రావు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో 22ఏ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. ఎవరి భూమి 22ఏ లో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపా రు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా 199 9లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఏ లో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాం టి ప్రభుత్వ భూములను కూడా 22ఏ నిషే ధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకో



వచ్చు.చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా..హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఏ లో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ఏలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఏ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు.

గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా చీూజ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఏ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఏ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారింది. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమీషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమీషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ఫైల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు.కాలయాపన వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..నీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. స్వయంగా ముఖ్య మంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఏ లో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ఏ నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి.. కమీషన్ల కోసమేనా.. అసలు ఈ ప్రాపర్టీ లను లో ఎవరు పెట్టారు కమీషన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు.. దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టిన వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తుల న్నింటినీ పరిధి నుంచి మినహాయించాలన్నారు .

# నాగోబాను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఇంద్రవెల్లి :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో సుప్రసిద్ధ ఆదివాసి దైవ క్షేత్రం నాగోబా ఆలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం సందర్శించారు. ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు ఆదివాసి పద్ధతిలో జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికారు. జిల్లా ఎస్పీ, ఉట్నూరు ఏఎస్పీ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జిల్లా పోలీసు అధికారులను శాలువాతో సత్కరించారు.అనంతరం బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు . నాగుల పంచమి సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో వచ్చే అవకాశముండడంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్సై సాయన్న, ఎస్సై విక్రమ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్

## ధర్నా వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత

**హనుమకొండ:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళలు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసనకు మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, చల్లా ధర్మా రెడ్డి మద్దతు తెలిపారు. వినయ్ భాస్కర్ ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.గత ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను



సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తూ అర్హులైన లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## నటి అనసూయకు బిగ్ షాక్




**హైదరాబాద్ :** ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్‌కు బిగ్ షాక్ తగిలింది. ఈ మేరకు బోరబండ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఆమెపై కేసు నమోదు చేశారు. అనసూయపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పలు విషయాలను కాషాయం పార్టీ నేతలు ప్రస్తావించారు. హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయంటూ ఫిర్యాదులో తెలిపారు. సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనసూయకు బీజేపీ నేతలు వార్నింగ్ ఇచ్చారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన అనసూయపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'జై శ్రీరామ్' ముసుగులో కొందరు దాడులకు దిగుతున్నారంటూ అనసూయ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ పోలీస్ కేసుపై తగ్గేదేలేదని అనసూయ అంటున్నారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలతో దొంగలంతా బయటకు వస్తున్నారని.. ఈ విమర్శకులకు అనసూయ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలవన్మరణం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ శ్రీ సాయి రామ్ నగర్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. 29 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రేగు మహేశ్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. బేగంపేటలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న మహేశ్.. కొన్ని రోజులుగా ముభావంగా ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం మహేశ్ కుటుంబ సభ్యులు సొంతూరుకు వెళ్లారు. దీంతో మహేశ్ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులు, చెల్లిని మిస్ అవుతున్నానంటూ తన చెల్లికి మెసేజ్ పంపించాడు.

## తెలంగాణ మీద పూర్తిగా ఆశలు వదులుకున్న

## కేంద్ర బీజేపీ కొత్త టీమ్‌లో దక్కని చోటు



తెలంగాణ బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. వచ్చే ఎన్నికల్లో అధికారం మాదేనని ఎంత దీమాతో ప్రచారం చేసుకుంటున్న రాష్ట్ర నాయత్వం ఆశలపై ఆ పార్టీ అధిష్ఠానం నీళ్లు చల్లినట్లుయింది. సోమవారం భారతీయ జనతా పార్టీ కొత్త టీమ్‌ను ప్రకటించింది. అనేక మంది ముఖ్య నేతలకు.. పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించారు. అయితే జాతీయ స్థాయిలోగ తెలంగాణ ప్రాధాన్యత తగ్గిపోయింది. ముగ్గురు కీలక నేతల జాతీయ పదవులకు ఎండ్ కార్డ్ పలికారు.గతంలో తెలంగాణకు దక్కిన మూడు కీలక జాతీయ పదవులను బీజేపీ హై కమాండ్ తొలగించింది. గతంలో తెలంగాణ నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్, జాతీయ ఉపాధ్య క్షురాలిగా డీకే అరుణ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా కే. లక్ష్మణ్ వ్యవహరి ంచారు. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు ఒక్క పదవి కూడా దక్కకపోవడం చర్చనీయాం శంగా మారింది. తెలంగాణలో బీజేపీకి భష్యత్ లేదనే ఉద్దేశంతోనే ఇక్కడి నాయక త్వాన్ని పక్కన పెట్టిందని రాజకీయ విశ్లేష కులు అంచనా వేస్తున్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో విజిలెన్స్ తనిఖీలు

## ఆరుగంటలుగా కొనసాగుతున్న రికార్డుల పరిశీలన

**వేములవాడ :** వేములవాడ రాజన్న ఆలయంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు సీఐలతోపాటు , ఒక తహసీల్దార్, అధికారులతో కూడిన పదిమంది బృందం మూడు బృందాలుగా ఏర్పడి ఆరు గంటలుగా సోదాలు చేస్తున్నారు.ప్రధానంగా ఆరోపణలు వచ్చిన విచారణ కార్యాలయం, గదుల నిర్వహణ, లీజులు, అన్నదానం, గోదాం, లడ్డు ప్రసాదం, పీఆర్‌వో కార్యాలయం తదితర విభాగాల్లో రికార్డులను పరిశీలిస్తున్నారు. లోతైన విచారణ జరిపేందుకు పలు రికార్డులను స్వాధీనం కూడా చేసుకున్నట్లు తెలిసింది. ఒక్కసారిగా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించడంతో ఆలయ అధికారులు ఉలిక్కిపడ్డారు.



అయితే రాత్రి వరకు తనిఖీలు నిర్వహించే అవకాశం ఉండగా ఏదైనా విభాగం మిగిలితే మరుసటి రోజు కూడా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

# విద్యార్థులు పరిశ్రమలను కలిపే జాబ్

## పోర్టల్ దేశంలోనే తొలిసారి మంత్రి వివేక్



**మెదక్ :** దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురు చూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లా నార్సింగిలో

## రోడ్డు ప్రమాదంయువకుడి మృతి




**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లాలోని నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. నిన్న రాత్రి అప్ప జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి పోవడంతో బండ వికాస్ అనే యువకుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.జగిత్యాల ప్రాంతానికి చెందిన వికాస్.. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నా ల్లో ఉన్నాడు. మృతుడు హైదరాబాద్‌లోని సన్‌సిటీలో మిత్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. రాత్రి బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వికాస్... ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# చేపల వేటకు వెళ్లి తిరిగి రాని మత్స్యకారులు

## కోనసీమ జిల్లా యంత్రాంగం అలర్ట్



**కోనసీమ:** చేపల వేటకు వెళ్లి తిరిగి రాని మత్స్యకారుల బోటు కోసం కోనసీమ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. అల్లవరం మండలం ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు చెందిన 135 బోటు ఈ నెల 3న చేపల వేటకు వెళ్లినట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. అయితే ఈ నెల 13న తిరిగి ఓడలరేవుకు చేరుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు బోటు తిరిగి రాలేదని వెల్లడించారు.బోటులో మొత్తం 8 మంది మత్స్యకారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, 1,000 లీటర్ల డీజిల్ ఉన్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలుస్తోంది. బోటు విశాఖపట్నం, పారాదీప్ తీర ప్రాంతాల వైపు వెళ్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మత్స్యకారులను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.వెంటనే ఈ విషయాన్నిఇండియన్ కోస్ట్‌గార్డ్ దృష్టికి తీసుకెళ్లి, గాలింపు, రక్షణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో సమన్వయం చేసుకుని మత్స్యకారుల ఆచూకీ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని అధి కారులకు సూచించారు.

బోటు యజమాని, మత్స్య కారుల కుటుంబ సభ్యుల నుంచి అవసరమైన పూర్తి సమాచారాన్ని సేకరించి కోస్ట్‌గార్డ్‌కు అందించాలని కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు.

# గిరిజనులను భయపెట్టి అబద్ధపు ప్రచారం

## వైసీపీపై మంత్రి సంధ్యారాణి ఫైర్

**అమరావతి:** 'పాఠాలు చెప్తాం.. గుణపాఠాలు కూడా నేర్పుతాం' అంటూ టీచర్లు చేస్తున్న ర్యాలీలను గొడ్డలి పార్టీ గుర్తు పెట్టుకోవాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గిరిజనులను గొడ్డలి పార్టీ నాయకులు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చిన్నపిల్లలకు చాక్లెట్ ఇవ్వకపోతే మారాం చేస్తున్నట్టు ప్రతిపక్ష హోదా ఇస్తే వస్తామని అనడం హాస్యాస్పదమన్నారు. 1/70 యాక్ట్.. అంటే గిరిజనుల భూ సంరక్షణ చట్టం రద్దు అవుతుందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని.. గిరిజనుల భూములు, హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో గిరిజనులు ఏమాత్రం భయపడవద్దన్నారు.రాజమహేంద్రవరం గోదావరిలో ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం.. ముగ్గురిగిరిజనులను మభ్యపెట్టి,



భయపెట్టి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఐటీడీఏ ఆపేసి, 18 పథకాలను నిలుపుదల చేశారని తెలిపారు. గురివిందకు తన తప్పు ఎరుగదు అన్నట్టు వైసీపీ నేతల తీరు ఉందని విమర్శించారు. జీవో నం 3 రద్దు చేస్తే అప్పుడు సీఎంగా జగన్ ఏం చేశారని ప్రశ్నించారు.

ఆయన తాడేపల్లిలో ఉంటాడో బెంగళూరులో ఉంటాడో ఎవరికీ తెలియదంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు.

# అమరావతిలో విద్యా విప్లవానికి శ్రీకారం

## రూ.25 కోట్లతో ఆధునిక పాఠశాల నిర్మాణం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని అబ్బురాజుపాలెంలో అమరావతి ఎడ్యుకేషనల్ కల్చరల్ అకాడమీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. జు3--ఛీ14 జంక్షన్ వద్ద మూడు ఎకరాల విస్తీర్ణంలో డి.ఏ.వి. అమరావతి రైతు విద్యాలయ వేదాంతం గ్రూప్ ఆధ్వర్యంలో ఈ విద్యాసంస్థను నిర్మించనున్నారు. ప్రస్తుతం నర్సరీ నుంచి 5వ తరగతి వరకు తరగతులు కొనసాగు తుండగా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు సెక్షన్లతో విద్యార్థుల సంఖ్యను పెంచే ప్రణాళిక ఉంది. భవిష్యత్‌లో 12వ తరగతి వరకు విద్యాబోధన అందించేలా అకాడమీని అభివృద్ధి చేయనున్నారు.పూర్తిస్థాయిలో 2,500



మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా.. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. ఈ నిర్మాణానికి సుమారు రూ. 25 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. రైతులు, దాతల విరాళాలతో నిర్మాణ ఖర్చులను సమీకరించనున్నారు. ప్రతి రూపాయి ఖర్చుకూ పూర్తి లెక్కలు నిర్వహిస్తామని స్కూల్ సెక్రెటరీ అనుముల బాల మురళీకృష్ణ తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన, ఉన్నత విద్య అందించడం ప్రధాన లక్ష్యమని రెండేళ్లలో రాష్ట్రంలోని టాప్-10 విద్యాసంస్థల్లో అకాడమీని నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఏపీ సీఆర్డీఏ, ముఖ్యమంత్రి సహాయ సహకారాలు అందిస్తున్నారని, వేదాంతం గ్రూప్‌తో చెన్నై ద్వారా ఒప్పందం కుదుర్చుకుని సేవలు అందిస్తున్నట్లు తెలిపారు

# అసెంబ్లీలో మంత్రుల సరదా సంభాషణ

## మంత్రి సత్యకుమార్‌పై లోకేశ్ చమత్కారం




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల ప్రారంభంలో మంత్రుల మధ్య జరిగిన సరదా సంభాషణ ఆసక్తికరంగా మారింది. ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్.. బీజేపీ కండువాతో శాసనసభలోకి వచ్చారు. ఈ క్రమంలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సరదాగా స్పందించారు. 'సత్యగారూ.. మీకెందుకండి ప్రత్యేకంగా పార్టీ కండువా మీరు బీజేపీ అని లోకమంతా తెలుసు కదా అంటూ సరదాగా లోకేశ్ చమత్కరించారు.
లోకేశ్ వ్యాఖ్యలకు సీనియర్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా సరదాగా జత కలిశారు. 'అవును సర్.. జాతీయ స్థాయిలో ప్రముఖ నేతల్లో సత్యగారు కూడా ఒకరు' అంటూ సత్యకుమార్‌ను ప్రశంసించారు. దీంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది.అనంతరం లోకేశ్ మరోసారి సత్యకుమార్‌ను చమత్కరించారు. 'మా పార్టీ వారికి కూడా క్రమశిక్షణ గురించి నేర్పించండి' అంటూ సత్యకుమార్‌ను ఉద్దేశించి లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పక్కనే ఉన్న టీడీపీ ఎమ్మెల్యే ఒకరు 'పార్టీ ఫస్ట్, సర్' అని స్పందించారు. దీనికి సత్యకుమార్ యాదవ్ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్.. సెల్ఫ్ లాస్ట్' అని ఆయన పేర్కొన్నారు. సత్యకుమార్ చెప్పిన ఈ మాటలు అక్కడున్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఆకట్టుకున్నాయి. దీంతో శాసనసభ ప్రాంగణంలో నవ్వులు పూశాయి.
ఈ సరదా సంభాషణలో రాజకీయ పార్టీల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణం, నేతల మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించింది. బీజేపీ జాతీయ కార్యదర్శిగా సత్యకుమార్ రాజకీయ ప్రాధాన్యాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. అయితే, లోకేశ్ తనదైన శైలిలో చమత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ముఖ్యంగా 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్..
సెల్ఫ్ లాస్ట్ అనే సత్యకుమార్ వ్యాఖ్య చర్చనీయాంశంగా మారింది. శాసనసభ సమావేశాలు సాధారణంగా రాజకీయ చర్చలు, విధానపరమైన అంశాలతో సాగుతుండగా, ఈ సమయంలో చోటుచేసుకున్న ఈ సరదా సంభాషణ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య నవ్వులు తెప్పించింది.

# ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

## అసెంబ్లీలో మంత్రి లోకేశ్ ప్రకటన




**అమరావతి:** డీఎస్సీ నిర్వహణపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కీలక ప్రకటన చేశారు. సోమవారం నాడు అసెంబ్లీ వేదికగా ప్రసంగించిన మంత్రి లోకేశ్.. ఇక నుంచి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. డీఎస్సీ నియామకాలపై ప్రతిపక్ష పార్టీకి తాను సమాధానం ఇవ్వడం లేదన్న మంత్రి.. డీఎస్సీని ఎలా నిర్వహించాం, ఎలాంటి నిబంధనలు పాటించి నియామకాలు చేపట్టామో రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సి ఉందన్నారు. అందుకే.. మెగా డీఎస్సీపై ఉన్న నిజాలు తెలియజేస్తూ ఆ సమాచారాన్ని సభ్యులకు పుస్తక రూపంలో పంపామని మంత్రి లోకేశ్ తెలిపారు.

**అసెంబ్లీలో మంత్రి లోకేశ్ ప్రసంగం..**

'కూటమి ప్రభుత్వం డీఎస్సీని బాధ్యతగా భావించింది. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం. ఈ పోస్టులకు 3,36,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 148 రోజుల్లోనే డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిచేశాం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంస్కరణలు పాఠశాలల్లో తీసుకువచ్చాం. టీచర్ రిక్రూట్‌మెంట్ చేయకుండా పాఠశాలలు అభివృద్ధి చెందవు. మహిళలకు డీఎస్సీలో 33శాతం రిజర్వేషన్ తీసుకువచ్చాం. తెలుగుదేశం పార్టీ హయాంలోనే లక్షా 80వేల మంది టీచర్లను నియమించాం.' అని మంత్రి లోకేశ్ తెలిపారు.
'2019 నుంచి 24 వరకూ ఒక్క టీచర్ ఉద్యోగ నియామకం కూడా జరగలేదు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. కూటమి ప్రభుత్వం.. టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్, ఫిన్లాండ్ పంపితే.. వైసీపీ హయంలో మద్యం షాపుల ముందు కాపలా పెట్టారు.' అని గత ప్రభుత్వ విధానాలను మంత్రి లోకేశ్ ఎండగట్టారు.
'డీఎస్సీ కోసం 42వేల ప్రశ్నలు తయారు చేశాం. డీఎస్సీకి ఎంపికైన వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చాం. నియామకాలపై అనేక స్థాయిల్లో వచ్చిన గ్రీవెన్స్‌ను పరిష్కరించాం. భిన్నాభిప్రాయాలతో 336 కేసులు నమోదు చేశారు. డీఎస్సీ పరీక్షను టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫాం ద్వారా నిర్వహించాం. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను డిస్ట్రిక్ట్ యూనిట్‌గా చేశాం. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లతో నియామ కాలు చేపట్టాం. టీచర్ క్వాలిఫికేషన్‌లో టెట్ మ్యాండేటరీ చేశాం. టీసీఎస్ ఐయాన్ ద్వారా నోటిఫికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించాం. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి, ఉపకులాలను గ్రూప్‌లో సెట్ చేసిన తరువాతే డీఎస్సీ నిర్వహించాం. గతంలో 29 స్పోర్ట్స్ కేటగిరీలు ఉంటే.. 65 స్పోర్ట్స్ కేటగిరీలకు పెంచాం. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే స్పోర్ట్స్ కోటా పెంచాం.' అని మంత్రి లోకేశ్ క్లారిటీ ఇచ్చారు

# ఏపీలో మత్స్యకారుల గల్లంతు

## కుటుంబ సభ్యుల ఆందోళన



**కోనసీమ, :** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతయ్యారు. తమ వారి ఆచూకీ కోసం అల్లవరం మెరైన్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈనెల 3వ తేదీన ఓడలరేవు తీరం నుంచి విశాఖపట్నం చేపల వేటకు మత్స్యకారులు బయలుదేరారు. వేటకు వెళ్లిన గంట నుంచే బోటు నుంచి సిగ్నల్స్ నిలిచిపోయాయి. పది రోజుల్లో తిరిగి రావాల్సిన మత్స్యకారులు ఇంత వరకూ తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై మెరైన్ పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు అధికారులు సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

**గల్లంతు అయిన వారి వివరాలిలా..**

కోపనాతి రామకృష్ణ వర్మ, కొమరగిరిపట్నం గ్రామం, అల్లవరం మండలం (బోటు యజమాని)సంఘాని తాతారావు (58), బలుసు తిప్ప గ్రామం, కాట్రేనికోన మండలం
పాలెపు పాపారావు (30), ఓడలరేవు గ్రామం, అల్లవరం మండలం.కొల్లాటి శ్రీను (35), ఓడలరేవు గ్రామం, అల్లవరం మండలం.
ఏసుదాసు (45), బెండమూర్లంక గ్రామం, అల్లవరం మండలంకాటాడి సతీశ్ (38), పశువుల్లంక గ్రామం, పోలవరం మండలం.
కర్రి రాముడు (35), కొమరగిరిపట్నం గ్రామం, అల్లవరం మండలం

# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా

## నాగబాబు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




**అమరావతి:** ఏపీ గ్రీనింగ్, 'రీఫారెస్టేషన్' (పునరటవీకరణ) కార్యక్రమాల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రబాబును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పర్యావరణ, అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జీవో ఆర్టీ నంబర్ -93 ద్వారా ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ గ్రీన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం, అడవుల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది.జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా ఆయా కార్యక్రమాలను అమలు చేయనుంది. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో ఫారెస్ట్, ట్రీ కవర్‌ను 2047 నాటికి 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా ఏపీ సర్కార్ చర్యలు చేపడుతోంది. ఏపీ గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల పాలక మండళ్లను ఏర్పాటు చేసింది. రాష్ట్ర గ్రీన్ లక్ష్యాల అమలు, సమన్వయం, పర్యవేక్షణలో ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా కీలక పాత్ర పోషించనున్నారు.ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా కొణి దెల నాగేంద్రబాబును నియమించిన ఏపీ సర్కార్.. ఆయనకు కేబినెట్ హోదా కల్పిం చింది. ఈ నిబంధనలకు లోబడి కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ గ్రీన్, జిల్లా గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల కార్యకలాపాల సమ ర్థవంతంగా అమలు చేయాలని ఈ ఎగ్జి క్యూటివ్ కమిటీ చైర్ పర్సన్‌ను ఏపీ ప్రభుత్వం ఆదేశించింది.

# గంజాయి రవాణా చేసిన పోలీసుల

## ఘటనపై వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి :** ఏపీలో కూటమి పాలనలో పరిస్థితులు దారుణంగా దిగజారాయని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన పోలీసుల వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లతో ప్రజలకు అడ్డంగా దొరికిపోవడంపై 'ఎక్స్' లో ఘాటు వ్యాఖ్యలు చేశా రు.చంద్రబాబు అసలు రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళున్నారు ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలోనే, అక్రమాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగంతోనే అక్రమాలు చేయిస్తుంటే, వాటిలోనే అవినీతి చోటుచేసుకుంటే ప్రజలు ఎవరిని నమ్మాలి ఎవరికి ఫిర్యాదు చేయాలని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం శంఖవరప్పాడు వద్ద జరిగిన దాన్ని సులభంగా కొట్టిపారేయలేమని అన్నారు.
రెండేళ్లుగా వ్యవస్థలను ప్రజలకోసం కాకుండా రాజకీయ కక్షసాధింపులకు, ప్రత్యర్థుల గొంతు నొక్కడానికే ఉపయోగి ంచుకుంటు న్నారని ఆరోపించారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, మీ ఎమ్మెల్యేలతో కలిసి కలెక్షన్లు తెచ్చిపెట్టుకోవడం వల్లే వ్యవస్థలు దిగజారాయని ఆరోపించారు. పెట్టడం, వారిని వేధించడం మీద చూపిస్తున్న శ్రద్ధలో కనీసం కొంతైనా శాం తిభద్రతలపై, సూచించారు.

# తిరుమలలో గదుల దళారీ ముఠా గుట్టురట్టు

## నకిలీ ఆధార్ కార్డులతో ఒకరు పట్టివేత



**తిరుమల :** తిరుమల లోని సీఆర్వో కార్యాలయం వద్ద నకిలీ గుర్తింపు పత్రాలతో వేరొకరి పేర్లతో గదులు పొంది వాటిని అధిక ధరలకు భక్తులకు విక్రయిస్తున్న దళారీ ముఠా ప్రయత్నాన్ని టీటీడీ విజిలెన్స్ విభాగం భగ్నం చేసింది. ఈనెల 16న అప్పటికే ఒక గది పొందిన వ్యక్తి మరో గుర్తింపుతో తిరిగి గది కోసం క్యూలో నిలబడటాన్ని సీఆర్వో కార్యాలయం సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకన్నారు.విచారణలో అతడిని కేరళ మలప్పురం జిల్లాకు చెందిన ఆషిక్ అలీ పి.ఎం. (32)గా గుర్తించారు. అతని వద్ద రెండు నకిలీ ఆధార్ కార్డులు, గది రిజిస్ట్రేషన్ స్లిప్, రూ.800 నగదు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.రంజిత్ అనే దళారి ఒక్కో గదికి రూ. 1,000 చొప్పున ఇస్తామని తనను నియమించుకున్నట్లు ఆషిక్ విచారణలో వెల్లడించాడు. విజిలెన్స్ విభాగం ఫిర్యాదు మేరకు తిరుమల-2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.